

నేడు దేవరకోటలో గోదారంగనాథుల కల్యాణ మహోత్సవం

నిర్మల్ రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం గోదారంగనాథుల కల్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవరకోట ఆలయ చైర్మన్ కొండా శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ... భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.



కొత్త పంచాయతీలు, ప్రాథమిక సంఘాలకు..
ప్రతిపాదనలు!

- ఇప్పటికే నాలుగు గ్రామ పంచాయతీల ఏర్పాటు
- మరో రెండు గ్రామ పంచాయతీలకు ప్రతిపాదనలు
- కొత్త పంచాయతీల ఏర్పాటు కోసం మొదలైన డిమాండ్లు
- 8 ప్రాథమిక సహకార సంఘాల ఏర్పాటుకు సన్నాహాలు
- పదవులపై అధికార పార్టీ నేతల ఆశలు



కదిలి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం (ఫైల్)

నిర్మల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన వికేంద్రీకరణ కోసం చేపడుతున్న సంస్కరణలు అధికార పార్టీ నేతల్లో పదవులపై ఆశలు పెంచుతున్నాయి. కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తుండడం అలాగే అవసరమైన చోట్ల కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పాక్స్)లను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతుండడంతో పదవులపై ఆశలు పెట్టుకున్న వారంతా ఆ దిశగా ఆసక్తితో చూస్తున్నారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాలో కొత్తగా నాలుగు గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. దీంతో జిల్లాలో ప్రస్తుతం 400ల గ్రామ పంచాయతీలు కొనసాగుతున్నాయి. దీనికి అదనంగా మరో రెండు గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసేందుకు కూడా ప్రతిపాదనలు రూపొందాయి.

ఈ ప్రతిపాదనలకు సైతం ప్రభు త్వం ఆమోద ముద్ర వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఈ రెండు గ్రామ పంచాయతీలు ఏర్పడితే జిల్లాలో మొత్తం 402 గ్రామ పంచాయతీలు కొనసాగుతుండగా ఈ గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సైతం ఎన్నుకోవాల్సి ఉంటుంది. దీంతో గ్రామాల్లో పదవుల కోసం ఎదురుచూస్తున్న నేతలకు అవకాశం ఏర్పడనుందంటున్నారు. అలాగే నిర్మల్ జిల్లాలో మొత్తం 8 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పాక్స్)లను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం గతంలోనే ప్రాథమిక సహకార సంఘాల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా సహకారశాఖ ఎనిమిది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కొత్తగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందం టూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. దీనిపై ఒకటి రెండు రోజుల్లోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందంటున్నారు. అలాగే ఈసారి ఉమ్మడి జిల్లా పరిధి నుంచి డీసీసీబీలను విభ జించి నూతన జిల్లాలకు కూడా కొత్తగా డీసీసీ బీలను ఏర్పాటు చేసే అవకాశం ఉందంటున్నా రు. జిల్లాకు కొత్తగా డీసీసీబీ ఏర్పడితే ఇక్కడ చైర్మన్ పదవితో పాటు డైరెక్టర్ పదవులు కూడా స్థానిక నేతలకు లభించే అవకాశం ఉంటుంద ంటున్నారు.

రెండు కొత్త పంచాయతీలకు ప్రతిపాదనలు

కాగా నిర్మల్ జిల్లాలో కడెం, తానూర్ మండలాల పరిధిలో రెండు కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. ఈ ప్రతిపాదనలకు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క సైతం ఆమోద ముద్ర వేశారు. కొద్ది రోజుల క్రితం జిల్లాలో కొత్తగా నాలుగు గ్రామ పంచాయతీలు ఏర్పడగా ప్రస్తుతం ఏర్పడబోతు న్న రెండు గ్రామ పంచాయతీలతో ఆరు గ్రామ పంచాయతీలు అదనంగా ఏర్పడబోతున్నాయి. కడెం మండలం మైసంపేట, తానూర్ మండలంలోని మసల్గా గ్రామ పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేయనున్నారు. దీంతో మొత్తం నిర్మల్ జిల్లాలో 402 గ్రామ పంచాయతీలు రాబోయే ఎన్నికల కోసం సిద్ధం కానున్నాయి.

8 ప్రాథమిక సంఘాలకు ప్రతిపాదనలు

కాగా నిర్మల్ జిల్లాలో కొత్తగా 8 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. పంట కొనుగోళ్లతో పాటు రైతులకు రుణాలు అందించడం, గిడ్డంగుల నిర్వహణ లాంటి సేవలందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. అయితే ప్రస్తుతం సంఘాలు కొన్ని గ్రామాలకు దూరంగా ఉండడంతో అక్కడ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. దీని కారణంగా సహకార శాఖ అదనంగా సంఘాలను ఏర్పాటు చేసేందు కు ప్రభుత్వానికి ప్రతిపాదించింది. దీని ప్రకారం పెంబి, నర్సాపూర్(జి), దస్తురాబాద్, సోన్, ముథోల్, బెల్‌తరోడా, పొన్కల్, మాలేగాం గ్రామాల్లో కొత్తగా సహకార సంఘాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 17 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కొనసాగుతున్నాయి.

మరిన్ని గ్రామ పంచాయతీల ఏర్పాటుకు డిమాండ్లు

కాగా జిల్లాలో కొత్తగా మరికొన్ని గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలని డిమాండ్లు తీవ్రమవుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల రైతులు తాము అనుబంధ గ్రామాలుగా కొనసాగుతున్నామని దీని కారణంగా తమకు పంచాయతీపరంగా అదే సేవలు అందడం లేదంటూ ఆరోపిస్తూ ఆందోళనకు సైతం దిగుతున్నాయి. ప్రభుత్వం గతంలో తండాలు, గూడెంలను కూడా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిందని అయితే అనుబంధ గ్రామాల్లో నివసిస్తున్న తమ గ్రామాలను పంచాయతీలుగా చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందంటూ ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగానే వారు ఇప్పటికే మంత్రి సీతక్కతో పాటు స్థానిక నేతలకు సైతం వినతి పత్రాలు సమర్పించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల వరకు తమ గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలను సైతం నిర్వహించాలని వారంతా కోరుతున్నారు.

ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పాటిల్



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే, డీఈవో

భైంసా, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులందరూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్, డీఈవో రామారావ్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం భైంసాలోని డాక్టర్స్ అసోసియేషన్ భవన్‌లో ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పదో తరగతి విద్యార్థులకు చేపట్టిన ఉచిత స్టడీమెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చదువుతోనే ప్రగతి ఉంటుందన్న విషయాన్ని ప్రతివిద్యార్థి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. పరీక్షలపై భయాందోళనలను విడనాడి ఆత్మస్థైర్యంతో సిద్ధమవ్వాలన్నారు. రోజువారి షెడ్యూల్ నిర్ణయించుకొని అందుకు అనుగుణంగా సన్నద్ధమవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అందించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. రెండు సంఘాలను అభినందించి వారి సేవలను కొనియాడారు. ఇందులో భైంసా ఎంఈవో సుభాష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు డా.రామకృష్ణగౌడ్, ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ధర్మాజీ చందనే, నియోజక వర్గ అధ్యక్షులు లక్ష్మణ్ జాడే, ప్రతినిధులు రాజారాం, సూర్య దాస్ మహాదే, భీంరావ్,ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు రాజేష్ నాయక్, క్రాంతి కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బి. గంగాధర్, బీజేపీ భైంసా పట్టణ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, ఎస్‌టీయూ ,తపస్ ప్రతినిధులు న్నారు.

లోకేశ్వరం : మండలంలోని హద్గాం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ నూతన విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో ముథోల్ స్థానిక శాసన సభ్యులు పవర్ రామారావు పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత జాతి ముద్దుబిడ్డ, వీరత్వం, పరాక్రమానికి ప్రతీక ఛత్రపతి శివాజీ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, హద్గా వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

భైంసా: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ దినోత్సవం పేరిట నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, యువజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నాయి. భైంసాలోని వివేకానంద చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ పాల్గొన్నారు. బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షులు ఎనుపోతుల మల్లేశ్వర్, మున్సిపల్ కౌన్సిలర్ గౌతం పింగ్లే, పార్టీ ప్రతినిధులు రాము, రావుల పోశెట్టి, తోట లింగురామ్, తాలోడ్ శ్రీనివాస్, సాహెబ్‌రావ్‌లతో కలిసి స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్ మాట్లాడుతూ భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద అని కొనియాడారు.

ముథోల్‌లో ఒకరి హత్య!

- ఆస్తి తగాదాలే కారణమంటున్న మృతుడి భార్య
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ, ఏఎస్పీ



కరుణ్ మృతదేహం



భైంసాలో మృతుని భార్యతో మాట్లాడుతున్న ఎస్పీ, ఏఎస్పీ

ముథోల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా ముథోల్ మండల కేంద్రంలో ఆస్తి తగాదాలతో ఒకరు హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది. ముథోల్ సీఐ మల్లేష్ కథనం ప్రకారం... ముథోల్‌లోని కొలిగల్లీలో కుంటాల ఏఎస్సై రాందాస్ తన బావ సంవత్సరికం కార్యక్రమానికి శనివారం తన సొంత గ్రామమైన ముథోల్‌కు వచ్చారు. రాత్రి రాందాస్ మొదటి భార్య కుమారుడైన కరుణ్(32) రాందాస్ అల్లుడు అనిల్ (కానిస్టేబుల్)లు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం అయిన తర్వాత కరుణ్, ఏఎస్సై రాందాస్, ఆయన అల్లుడు అనిల్ మధ్య గొడవ జరిగింది. శనివారం అర్ధరాత్రి జరిగిన గొడవలో కరుణ్ కింద పడిపోయి ఉండటం గమనించిన కరుణ్ భార్య సుష్మా 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది. అప్పటికే వీరు కరుణ్ ఉరి వేసుకొని ఆత్మహత్యకు యత్నించాడని తెలిపారు. కానీ మృతుడి భార్య మాత్రం తన భర్తను ఆస్తి తగాదాల నేపథ్యంలో మామ, ఆయన అల్లుడు కొట్టి చంపేశారని ఆమె ఆరోపించింది. అనంతరం కరుణ్‌ను 108 వాహనంలో ముథోల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఉన్న వైద్యులు అప్పటికే కరుణ్ మృతి చెందాడని చెప్పారు. అక్కడి నుంచి భైంసా ఏరియా ఆసుపత్రికి ప్రైవేట్ వాహనంలో తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ముథోల్ సీఐ మల్లేష్, ఎస్సై సంజీవ్‌లు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే పోలీసు ఉన్న తాధికారులకు సమాచారం ఇచ్చారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా, నిర్మల్ ఏఎస్పీలు అవి నాష్‌కుమార్, రాజేష్ మీనాలు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. మృతుడి భార్య సుష్మా మాత్రం తన భర్తను మామ, అల్లుడు కలిసి హత్య చేశారని ఫిర్యాదు చేసిందన్నారు. దీంతో డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ టీం వచ్చి నమూనాలు సేకరిం చారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. గత కొన్ని రోజుల నుంచి కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని అందులో భాగంగా హత్య చేశారని కుటుంబీకులు ఆరోపించడంతో హత్య కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

భైంసా : నియోజక వర్గ కేంద్రమైన ముథోల్‌లో శనివారం అర్ధరాత్రి వేళలో చోటు చేసుకున్న కరుణ్ అలియాస్ సచిన్ (32) మృతి ఘటనకు సంబంధించిన కేసును పోలీసు శాఖ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఘటనకు గల కారణాలు, మృతి మిస్టరీని ఛేదించేందుకు గాను పోలీసు శాఖ అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ప్రారంభించింది. ఇందులో భాగంగానే జిల్లా ఎస్పీ డా.జానకీ షర్మిల ఆదివారం భైంసాకు తరలివచ్చి విచారణ చేపట్టారు. ఉదయం వేళలో ఇక్కడకు వచ్చిన ఎస్పీ డా.జానకీ షర్మిల భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సీఐ గోపినాథ్ తో కలిసి ఏరియా ఆసుపత్రిలోని పోస్టుమార్టం గదిలోనున్న కరుణ్ మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని తల్లి, భార్యతో ఎస్పీ మాట్లాడి మృతి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. శనివారం రాత్రి చోటు చేసుకున్న గొడవ,తదనంతరం చోటు చేసుకున్న వివరాలపై ఆరా తీసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జానకీ షర్మిల ఏరియా ఆసుపత్రి అవరణలో విలేకరులతో మాట్లాడుతూ మృతిఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లుగా వివరించారు. ఘటనకు కారకులెవరైన ఉపేక్షించబోమని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

విహారయాత్రకు మస్కాపూర్ విద్యార్థులు

ఖానాపూర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పీఎం శ్రీ పథకానికి మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఎంపికైన నేపథ్యంలో ఆ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు పీఎం శ్రీ విహార యాత్రకు తీసుకెళ్లారు. ఈ విహార యాత్రలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీ, చిలుకూరి నేషనల్ డీర్ పార్క్, గోల్కొండ, బిర్లా ప్లానిటోరియం, లుంబిని పార్క్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాలకు విద్యార్థులను తీసుకెళ్లినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేంద్రరావు ఆంధ్రజ్యోతికి ఫోన్ ద్వారా తెలిపారు. ఈ విహార యాత్రలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, కిషన్, ప్రసాద్, సయ్యద్ ఫరాజ్, తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.



గోల్కొండ కోట వద్ద మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బృందం

ఉద్యోగ బాధ్యతలను ఆదర్శంగా నిర్వర్తించాలి



యువకుడిని సన్మానిస్తున్న మున్నూరుకాపు మిత్ర మండలి

భైంసా, జనవరి 12 : నూతనంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో కొలువులు సాధించిన ఉద్యోగులందరూ బాధ్యతలను ఆదర్శంగా చేపట్టాలని మున్నూరుకాపు మిత్ర మండలి పేర్కొంది. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుప్పాల రమేష్, కొబ్బాయి శంకర్, పీఆర్‌టీయూ నిర్మల్ జిల్లా అధ్యక్షులు నరేంద్రబాబు, బీజేపీ ముథోల్ నియోజక వర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్‌లు ఈమేరకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని శ్రీ బంకెట్ హాల్‌లో భైంసా మున్నూరుకాపు మిత్ర మండలి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో ఇటీవల ప్రభుత్వ కొలువులు సాధించిన ఉద్యోగులకు నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భైంసా డివిజన్ మున్నూరుకాపు మిత్ర మండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి రవి, పెదకాపు గజ్జారామ్, కోశాధికారి కార్గాం వినోద్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఉద్యోగాలు సాధించిన మున్నూరుకాపు కులస్తులకు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు. ఇందులో మిత్రమండలి నిర్మల్ ప్రతినిధి బల్ల గజ్జారాం హిందు ఉత్సవ సమితి భైంసా అధ్యక్షులు పెండెపు కాశీనాథ్, వెండి,బంగారు వర్తక సంఘం అధ్యక్షులు మైస గోపాల్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బాజనొల్ల గంగాధర్, బీజేపీ ప్రతినిధులు ఎనుపోతుల మల్లేశ్వర్, రావుల పోశెట్టి, డా. రజనీకాంత్, ఎక్సైజ్ శాఖ సీఐ వెంకటేష్, పశువైద్యాధికారి డా.విఠల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో స్మార్ట్‌ఫోన్ వినియోగంపై నిషేధం

- ఇంటర్ స్థాయి విద్యార్థులపై ఆంక్షలు
- కీప్యాడ్ ఫోన్లకు అనుమతి



ట్రిపుల్‌ఐటీ ప్రధాన ద్వారం

బాసర , జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : బాసర ఆర్జీయూకేటీ ట్రిబుల్‌ఐటీ స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అధికారులు నిషేధం విధించారు. ఇంటర్ స్థాయి అయిన ప్రీ యూనివర్సిటీ కోర్స్(పీయూసీ) మొదటి రెండోసంవత్సరం చదివే 3000 మంది విద్యార్థులకు ఆంక్షలు పెట్టారు. శనివారం సంక్రాంతి సెలవుల కోసం క్యాంపస్ నుంచి సొంతఊర్లకు వెళ్లిన విద్యార్థులకు అధికారులు ఈ మేరకు ముందస్తు ఆదేశాలిచ్చారు. కేవలం కీప్యాడ్ ఫోన్లను మాత్రమే అనుమతిస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఇంజనీరింగ్ చదివే విద్యార్థులపై ఎలాంటి ఆంక్షలు లేవు. తరగతి గదుల్లో మాత్రం విద్యార్థులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం నిషేధం గతం నుండి అమలవుతుంది. కొత్తగా పీయూసీ విద్యార్థులకు స్మార్ట్‌ఫోన్ వినియోగంపై నిషేధం విధించడాన్ని తెలంగాణ యూనివర్సిటీ స్టూడెంట్ అసోషియేషన్ బాసర వివాగ విద్యార్థులు వ్యతిరేఖిస్తున్నారు. సమాచార సేకరణ, ప్రిపరేషన్, స్కిల్‌డెవలప్మెంట్, యూనివర్సిటీ అప్డేట్, వంటి విద్యార్థులకు అవసరయ్యే విషయాల్లో అసౌకర్యంగా మారుతుందన్నారు.

నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీసులు

నిర్మల్‌రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కంచరోని చెరువులో ఆత్మహత్యకు యత్నించిన మహిళను బ్లూకోర్ట్ సిబ్బంది కాపాడారు. కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు డయల్ 100కు ఆమె కాల్ చేసింది. దీంతో వెంటనే అక్కడికి చేరుకున్న బ్లూకోర్ట్ సిబ్బంది గణేష్, తిలక్ ఆత్మహత్య చేసుకోకుండా ఆపారు. కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వీరిని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.



ఆత్మహత్యకు యత్నించిన మహిళకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే బొజ్జుకు ఆహ్వానం



ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును సన్మానిస్తున్న ఆలయ కమిటీ బృందం

ఖానాపూర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ఆలయ కమిటీ ఆహ్వానం పలికింది. అన్నదానానికి ఎమ్మెల్యే 40 క్వింటాళ్ల బియ్యాన్ని విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు అంకం రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కరిపే శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు తోట సత్యం ఉన్నారు.



బోథ్ మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద వివేకానందుడి చిత్రపటానికి పూజలు చేస్తున్న బీజేపీ మండల పార్టీ కన్వీనర్



జైనథ్‌లో స్వామి వివేకానందకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



..ఇంద్రవెల్లిలో స్వామి వివేకానందకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

● ఉమ్మడి ఆదిలాబాద్‌లో వేడుకలు ● పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు

ఇచ్చోడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ మండల కేంద్రంలోని వీడీసీ కార్యాలయం, బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద తన బోధనలతో యువతను సన్మార్గంలో నడిపించారని తెలిపారు. యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ఇందులో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల నారాయణ, గౌరవ అధ్యక్షుడు అన్నెల లక్ష్మణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

● నేటి యువతకు వివేకానందుడు ఆదర్శం

బోథ్: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల బీజేపీ కన్వీనర్ బోరే రవీందర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శమన్నారు. ఆయన గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు. సంస్కృతీ, సంప్రదాయాలను విడిచిపెట్టకుండాదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఇక మండలంలోని కౌటా(బి) గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను జరుపుకున్నారు.

నేరడిగొండ: దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడని బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్‌సింగ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ర్యక్రమంలో మండల ఇంచార్జి గుమ్మడి భీంరెడ్డి, భీంరావ్, శేఖర్, సందీప్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

● వివేకానంద.. యువతకు స్ఫూర్తి ప్రధాత

సిరికొండ: స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రధాత అని, ఆయన చూపిన మార్గంలో అందరూ పయనించాలని సిరికొండ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరగంటి పెంటన్న అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సిరికొండలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన దినోత్సవాన్ని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఆరేల్లి రాజలింగం మాట్లాడారు. కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు రాథోడ్ రాధిక, మాజీ జడ్పీటీసీ పుష్పలతా, జైస్వాల్ శివ కుమార్, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ దీపిక్ సింగ్, శేకవత్, ఆడావ్ చంపత్ రావు, ఆర్కా ఖమ్ము, కనక హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని దేవాపూర్, బరంపూర్, కుచలాపూర్, సుంకిడి, తలమడుగు, తదితర గ్రామాల్లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా తలమడుగు మండల అధ్యక్షుడు దాతాజీ కిరణ్, బీజేపీ తలమడుగు మండల కిషన్ మోర్చా అధ్యక్షుడు ఆడేపు శ్రీనివాస్, శానం శ్రీనివాస్, రేగుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండలకేంద్రంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో స్వామీ వివేకనంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వాహించారు. ముందుగా బీజేపీ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ స్వామీ వివేకానందా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అల్కె గణేష్, నాణం రమణ, సోంటకే గజానంద్, చట్ల ఉత్తం, కదం బాపురావు, ఒర్ని వెంకట రమణ, యువకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

జైనథ్: భారత దేశ చరిత్రను అంతర్జాతీయంగా తెలియజెప్పిన స్వామి వివేకానందుడి అడుగుజాడల్లో నడుస్తామని బీజేపీ జిల్లా నాయకులు కట్కం రాందాస్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయర్ విజయ్, మండల ఉపాధ్యక్షులు బింగి వెంకన్న, నాయకులు వెంకట్ రెడ్డి, లక్కం రమేష్ యాదవ్, దీపాయిగూడ రమేష్ పాల్గొన్నారు.

● వివేకానంద అడుగు జాడల్లో నడవాలి

నిర్మల్ రూరల్: యువత వివేకానందుడి అడుగు జాడల్లో నడవాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని వివేక్ చౌక్ వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ ఆలయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చైర్మన్ వెంట జిల్లా యువజన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, స్థానిక నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



నిర్మల్‌లో స్వామి వివేకానంద వి గ్రహానికి పూలదండ వేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

అలాగే, పట్టణంలో ఆదివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కుభీర్: వివేకానందుడి ఆశయాలు స్ఫూర్తిదాయకం అని నాయకులు పి.విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని సొనారి, పల్సి, పార్డి(బి), మాలేగాం, తదితర గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో ఏశాల దత్తాత్రి, గంగాధర్, కందూర్ సాయినాథ్, యువజన సంఘం నాయకులు కందూర్ శ్రీనివాస్, రావుల శేఖర్, సంతోష్, డా. ప్రణయ్, వడ్నం వెంకటేశ్, సంజీవ్‌కుమార్, రాజేందర్, బొమ్మెడి విలాస్, అరవింద్, తదితరులున్నారు.

ముథోల్: మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువకులు, తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ఇందులో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్నా.. ఎదురుచూపులే!

(3వ పేజీ తరువాయి...)

కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వాలు అందించే అన్ని సంక్షేమ పథకాలకు కొలబద్ధగా రేషన్ కార్డులు ఉండడంతో తెల్ల రేషన్ కార్డు ప్రాముఖ్యత ఎంతో ఉంది. కొత్త రేషన్ కార్డుల కోసం గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పిన ప్రజలకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా వెంటనే న్యాయం చేయాలని కోరుతున్నారు.

అందని కొత్త పింఛన్‌లు

అర్హులైన వారికి ఫింఛన్‌లు ఇవ్వడంలో కాలయాపన జరుగుతోంది. 57 ఏళ్లు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్‌లు మంజూరు చేస్తామని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వృద్ధాప్య పింఛన్‌ల పథకం కొందరికే పరిమితమైంది. గత ప్రభుత్వంలో 57 ఏళ్లు నిండిన వేలాది మంది ప్రజలు పింఛన్‌ల కోసం దరఖాస్తులు చేసుకోగా.. కొందరికీ మాత్రమే 2021లో ప్రభుత్వం మంజూరు చేసింది. 2020లో వచ్చిన కరోనా భూతం ఎందరినో బలిగొంది. ఇటు వితంతువులకు, అటు వృద్ధులకు, వికలాంగులకు కొత్త పింఛన్‌లు అందడం లేదు. ఉట్నూర్ మండలంలోని నాగపూర్, లక్కెట్టిపేట, దంతనపల్లి, ఉట్నూర్, లక్కారం, గంగన్నపేట, పాత ఉట్నూర్, బీర్సాయిపేట, నర్సాపూర్(బీ), పులిమడుగు, సాకేర, చందూరి, ఏందా, వడోని, నడ్డం గూడ, గోండు కొత్తగూడ, చెక్ పోస్టు కొత్తగూడ, సోనాపూర్, హీరాపూర్, హస్నాపూర్ లాంటి గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆసరా, దివ్యాంగుల పింఛన్‌ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇదే కాకుండా బీడీ కార్మికులు సైతం దరఖాస్తులు చేసుకొని ఏళ్లు గడుస్తున్నా.. పింఛన్‌లు మంజూరు కావడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

బోథ్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రతీ ఒక్కరు ప్రోత్సహించాలని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేంద్ర పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని లాల్ పెచ్చి మైదానంలో నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడాకారులను ప్రోత్సహించినట్లయితే ప్రతిభ ఉన్నవారు జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యే అవకాశం ఉందన్నారు. క్రీడలను ప్రశాంత వాతావరణంలో స్నేహపూర్వకంగా ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పశుల చంటి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబూ, మాజీ ఎంపీటీసీ ఉమేష్, షేక్, బోథ్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అరుణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డల నారాయణ, రాజు రెడ్డి, షకీర్, అసిఫ్, వంశీరెడ్డి, రహీముద్దీన్ అబ్బిరెడ్డి, సద్దాంతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర

బోథ్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మండలం కేంద్రంలోని బస్టాండ్ నుంచి కుచలాపూర్ వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు భక్తులు ఉదయం బస్టాండ్ నుంచి ఉత్సవ విగ్రహాలతో ర్యాలీ నిర్వహించారు. గోవింద నామాలు స్మరిస్తూ మంగళహారతులతో మహిళలు ముందు నడవగా భక్తులు స్వామివారిని కొలుస్తూ ర్యాలీని నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలి'

బోథ్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): దళిత కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, సమస్యను పరిష్కరించాలని కాలనీకి చెందిన మహిళలు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు విన్నవించారు. మండలంలోని కనుగుట్ట గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో మీ గ్రామానికి బోరుబావిని పంపించి నీటి ఎద్దడి తీరుస్తామని గ్రామ మహిళలకు హామీ ఇచ్చారు. అయితే తమకు పూరి గుడిసెలు ఉన్నాయని ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విన్నవించగా.. దశలవారీగా ఇళ్లు మం జూరు అవుతాయని, ఆందోళన చెందవద్దని గ్రామస్థులకు తెలిపారు. అంతకుముందు గ్రామంలో మృతుల కుటుంబాలను ఎమ్మెల్యేల అనిల్ జాదవ్ పరామర్శించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల రాజేందర్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో ఆయనను పరామర్శించారు. అనంతరం బోడ లక్ష్మణ్ నానమ్మ మృతి చెందడంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన ఆర్టీసీ కండక్టర్ రాములు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచులు సురేందర్ యాదవ్, సి. సదానందం, శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నారాయణరెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రమణ గౌడ్, మైనార్టీ నాయకులు మొహీనుద్దిన్, నాయకులు ఎల్క రాజు డాక్టర్ స్వామి, కౌట(బి) మాజీ ఉపసర్పంచ్ ఎస్ రామ్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ప్రశాంత్, తదితరులున్నారు.

● ఎమ్మెల్యేని కలిసిన అందూర్ గ్రామ పటేళ్లు

బోథ్: మండలంలోని అందరు గ్రామానికి చెందిన పటేళ్లు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను వారి గ్రామ సమస్యలను వివరించారు. కాగా, త్వరలోనే గ్రామానికి వచ్చి సమస్యలను పరిశీలిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సోనాల గ్రామం మాజీ సర్పంచ్ సదానందం అందూర్ గ్రామ పటేళ్లు సోనేరావు, జైతు, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

వాటర్ ట్యాంక్ ఎక్కిన మతిస్థిమితం లేని వ్యక్తి

బోథ్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధన్నూర్ గ్రామంలో వాటర్ ట్యాంక్ పైకి రఘునాథ్‌పూర్ గ్రామానికి చెందిన బలిరామ్ అనే మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్ చేశారు. వాటర్ ట్యాంక్ పైకి ఎక్కిన ఆయన కేకలు వేస్తూ తాను ట్యాంక్‌పై నుంచి దూకుతానని పేర్కొనడంతో గ్రామానికి చెందిన కొంతమంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకొని మతిస్థిమితం లేని వ్యక్తిని మాటల్లో దించి కిందికి దిగేలా చేశారు. దీంతో కథ సుఖాంతం అయ్యింది.

గిరిజన యువత క్రీడల్లో రాణించాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): గిరిజన యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ గంద్రత్ రమేష్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖండాల గ్రామంలో ఇటీవలే జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులను అందజేశారు. విజేతలుగా నిలిచిన జట్లు తుమ్మగూడ జటు మొదటి బహుమతి రూ.18 వేలు, సమక జట్టు రెండవ బహుమతి రూ.12 వేలు, మూడో బహుమతి ఖండాల జట్టు రూ.6 వేలను జోగు ఫౌండేషన్ ద్వారా అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జగదీష్ యాదవ్, కుమ్రరాజు, ప్రకాష్, సుంగు, మోతీరాం, అంకుష్, బుచ్చన్న పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న గంద్రత్ రమేష్



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

సిరికొండ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): క్రీడాపోటీల్లో పాల్గొనడం వల్ల మానసికోల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరగంటి పెంటన్న అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని సిరికొండలోని క్రీడా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. అనంతరం పెంటన్న మాట్లాడుతూ... ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు. క్రీడలు మానసికోల్లాసంతోపాటు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలను ప్రతీసంవత్సరం బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహాయ, సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తోకల చందు, బషీర్, సామాజిక కార్యకర్త గుగ్గిళ్ల స్వామి, గొర్ల రాజు, నితీష్, నర్సయ్య, రాజు, సచిన్, గణేష్, శ్రీకాంత్, స్వామి, సురేష్, నానీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

మహా కుంభమేళాకు తరలిన యువకులు

బోథ్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రానికి చెందిన యువకులు ప్రయాగ్రాజ్‌లో నిర్వహిస్తున్న కుంభమేళాకు ఆదివారం తరలి వెళ్లారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వెళ్లారు. కుంభమేళా ప్రారంభంలో పాల్గొని అక్కడి నుండి అయోధ్య, కాశీదర్శనం చేసుకుంటామని తెలిపారు. 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళాను దర్శించాలని సంకల్పంతో తాము తరలి వెళ్తున్నామన్నారు. కుంభమేళాకు తరలిన వారిలో బదల్ సింగ్, కిరణ్ కుమార్, భూ పేందర్ సింగ్, నానక్ సింగ్, కాగ్ని, గణేష్, సోమ సురేష్‌లు ఉన్నారు.

పాడి కౌశిక్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

● పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి డిమాండ్

నిర్మల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో జగిత్యాల శాసన సభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్‌పై అసభ్య పదజాలంతో విరుచుకుపడడమే గాక దాడి చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా పరిషత్ సభ్యుల ఫోరం నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి తీరు ప్రజాస్వామ్యానికి తీరని మచ్చ అని ఆయన ఆక్షేపించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్నట్లయితే కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుంచి వెలివేయాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి ఒక శాసన సభ్యుడి మాదిరిగా కాకుండా గుండా గా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపేక్షించబోరని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి తీరుపై కాంగ్రెస్ పార్టీ డీజీపీతో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తుందని చెప్పారు. కౌశిక్ రెడ్డి తీరును రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు ఖండించాలని ఆయన కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

ఆదిలాబాద్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్‌లోని ఎంప్లాయిస్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న స్వామి ఆలయానికి రూ.41 వేలను పట్టణానికి చెందిన ముడుపు మౌనిష్ రెడ్డి విరాళంగా అందించారు. తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మౌనిష్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం కాలనీవాసులు ఆయనను సత్కరించారు. కాలనీ అధ్యక్షులు విలాస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామసుందర్, నరేశ్, గంగన్న, పవన్ ఉన్నారు. అనంతరం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన నల్ల దేవన్న ప్రమాదవశాత్తు కిందపడి కంటి చూపు కోల్పోవడంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

ఐటీడీఏ నర్సరీని సందర్శించిన విద్యార్థులు

ఉట్నూర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని ఆదిలాబాద్ జిల్లా దస్నాపూర్ హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న విదార్థినులకు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఉట్నూర్ ఐటీడీఏ ఉద్యాన నర్సరీకి అధ్యాయనం కోసం వచ్చారని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఉట్నూర్ సుమతితో కేటాయించారని ఐటీడీఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్ తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు ఉద్యాన నర్సరీకి చేరుకున్నారని, వీరు నాలుగు వారాల పాటు ఈ ఉద్యాన నర్సరీలోనే ఉండి వివిధ రకాల పంటల సాగు విధానాలపై అధ్యాయనం చేయనున్నారన్నారు. వీరికి తన ఆధ్వర్యంలో నర్సరీలో సాగు చేస్తున్న వివిధ పంట క్షేత్రాలపై అవగాహన కనిపిస్థామరన్నారు. ఉద్యాన నర్సరీలోని పంటలతోపాటు, మొక్కల పెంపకం, అంటూ కట్టడం, అలంకరణ మొక్కలు తయారీ, రైతు ఉత్పత్తి సంఘాలను పరిశీలించడం, వివిధ రకాల సాగు పద్ధతులను తెలుసుకుంటారని, క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై, వాటికి అవసరమైన పరిష్కారాలను తెలియజేస్తూ ప్రాజెక్టు రిపోర్టును ఉద్యాన విశ్వవిద్యాలయానికి సమర్పించనున్నారన్నారు. నెల రోజులు పాటు ఈ అధ్యాయనం జరగనుందని సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీ, అధ్యాపక సిబ్బంది అశ్విని, చాణక్య, ఉద్యాన నర్సరీ సాంకేతిక అధికారిని అర్షిత పాల్గొన్నారు.



సాగు పద్ధతులను తెలుసుకుంటున్న పాలిటెక్నిక్ విద్యార్థులు

ఆటో డ్రైవర్లు వాహన నిబంధనలు పాటించాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా వాహన నిబంధనలు పాటించాలని ఆదిలాబాద్ ట్రాఫిక్ సీఐ ప్రణయ్‌కుమార్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కొమురం భీమ్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లకు సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు సరైన పత్రాలు ఉంచుకోవాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోవద్దన్నారు. సెల్ ఫోన్, మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్

● ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు

జైనథ్: ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని నేషనల్ హైవే పీఆర్‌వో కేసర్ సింగ్ అన్నారు. ఆదివారం జైనథ్ మండలంలోని భోరజ్ గ్రామంలో 2025 జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఇందులో శంకర్ చత్రపతి, డ్రైవర్ విద్యాసాగర్‌తో పాటు ఏబీపీఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నేరడిగొండ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన గాజుల నరేందర్ తండ్రి గాజుల భూమన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అవారం ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విశారదన్ మహరాజ్ భూమన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు గణేష్ మహరాజ్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, జిల్లా నాయకులు వెంకటేష్, గణేష్, రాజేశ్వర్, ఆశోక్, సంతోష్, నరేష్, లక్ష్మణ్, తదిరులు ఉన్నారు.

'గిరిజన అభ్యర్థులను నియమించాలి'

నార్నూర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ గిరిజన ప్రాంత నార్నూర్ మండలానికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మండల అధ్యక్షుడిని మార్చేసి గిరిజన అభ్యర్థులను నియామకం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు వసంత్ ఆడె డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు సొంత అభిప్రాయాలతో గిరిజ నేతరులు కలిసి అసలైన ఆదివాసీ గిరిజనులను అవమానపరుస్తున్నారని ఆరోపించారు.

గిడుగు జాతీయ పురస్కారానికి ఎంపిక

సోన్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సంఘ సంస్కర్త, సాహితీవేత్త గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాష, సాహిత్యం, కళ, సేవా రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి జాతీయ స్థాయిలో ఇచ్చే పురస్కారానికి నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, జాఫ్రాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోడిశెట్టి పరమేశ్వర్ ఎంపికయ్యారు.

నేటి నుంచి కడెంలో క్రికెట్ పోటీలు

ఖానాపూర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): కడెం మండల కేంద్రంలో నేటి నుంచి కేపీకేడీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు చోటు, రమణ, ఇమ్రాన్, చారు, మహేష్, షఫీలతో కూడిన బృందం పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీలలో ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ నాలుగు మండలాలకు చెందిన క్రికెట్ జట్లు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్టుకు రూ.50 వేలు, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ.25 వేలు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

గర్భిణులకు అవగాహన సదస్సు

ముథోల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ముథోల్‌లోని శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఆదివారం స్త్రీ వైద్య నిపుణులు డా.పద్మావతి 34 మంది గర్భిణులకు అవగాహన కల్పించారు. పౌష్టికాహారం, ఆరోగ్య సూత్రాలు, తదితర వాటి గురించి వివరించారు. ప్రభుత్వం నుంచి ఉన్న సదుపాయాల గురించి వివరించారు. గర్భిణీలకు గల అపోహలను, సందేహాలను నివృత్తి చేశారు. సమస్యలకు పరిష్కారాలు సూచించారు. అనంతరం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా చెట్ల నరికివేత!

నర్సాపూర్(జి), జనవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూరుగుపల్లి(కె) గ్రామంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న చెట్లను నరికి వేయడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్తంభాల కోసం విద్యుత్ అధికారులు పెద్ద స్తంభాలను ఏర్పాటు చేస్తే బాగుండేదని గ్రామస్థులు అంటున్నారు. గత 20ఏళ్ల నుంచి చెట్లతో కళకళలాడిన గ్రామం ఒక్కసారిగా కాలుష్యం బారిన పడతామని గ్రామస్థులు అంటున్నారు.

పల్లె గూటికి పండుగొచ్చింది

- సంక్రాంతి సంబురాలు
- పిండి వంటల తయారీలో మహిళలు
- గ్రామాల్లో సన్నాయి మోతలు, గంగిరెద్దుల విన్యాసాలు



గంగిరెద్దుల విన్యాసం

ముథోల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : పల్లెకు పండుగొచ్చింది. నులి వెచ్చని చలిమంటలు ముత్యాలను తలపించే అందమైన ముగ్గులు గొబ్బెమ్మలు, ఎగిరే గాలిపటాలు, పిండివంటలు, డూడూ బసవన్నల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు ఇవన్నీ కలగలుపుగా వచ్చే పండుగా సంక్రాంతి. కొత్త కాంతుల్లో పయనం సంకాంత్రి నుంచే మొదలవుతుంది. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజు మకర సంక్రాంతి ధనుర్మాసం పూర్తయి సూర్యుడు దక్షిణం నుంచి ఉత్తరం వైపు తిరిగే ఉత్తరాయణ పుణ్యకాలమే సంక్రాంతి. మార్గశిర పుష్యమాసాల సంధి కాలంలోని హేమంత రుతువులో వచ్చే ఈ పండుగను తొలిరోజు భోగి, రెండోరోజు సంక్రాంతి, మూడోరోజు కనుమగా జరుపుకుంటారు.

మొదటి రోజున భోగి...

మూడురోజుల పండుగల్లో భాగంగా మొదటిరోజు భోగి జరుపుకుంటారు. ఈ రోజున మంటల్లో కట్టెలు, పిడకలను కాల్చి భోగి మంట వేస్తారు. ఇది మనలోని అసూయ, ద్వేషాలను దహనం చేసి జ్ఞానం అనే వెలుగును పొందాలన్నదే సందేశం.

మకర సంక్రాంతి....

రెండోరోజున మకర సంక్రాంతి. ఈ రోజున సూర్యుడు మకరరాశిలో ప్రవేశిస్తాడు. మకర రాశి అధిపతి శని, శని వాత ప్రధాన గ్రహమని జ్యోతిష్యశాస్త్రం పేర్కొంటున్నది. వాతం అంటే నూనె లాంటి ద్రవ్యాలని అర్థం. వాతం, కుస్మాండం (గుమ్మడికాయ) వంటి కాయలతో తగ్గుతుంది. అందుకే ఈ రోజున తెలకపిండి నులుగుతో స్నానం చేసి నువ్వులు, గుమ్మడికాయలను దానం చేస్తారు. పితృదేవతల పుణ్యలోక ప్రాప్తికి తర్పణం చేస్తారు. రైతుల గృహాలు ధాన్య రాశులతో కళకళలాడుతుంటాయి. మకర సంక్రాంతి రోజున ఇంటి మధ్యచుట్టూ నాలుగు పిడత(కుండ)లను మధ్యలో ఒక పిడత పెట్టి అందులో కొత్త బియ్యం పోసి పొంగే ఆవు పిడకలతో మండిస్తారు.

మూడోరోజు కనుమ....

మూడోరోజు పశువులను బండ్లను అలంకరించి గోప్రదర్శనను చేయిస్తారు. గంగలమ్మ, పోలేరమ్మ, వంటి గ్రామ దేవతలకు నైవేద్యంను సమర్పిస్తారు. కనుమ పండుగ నాడు మినుము తినాలి అనే సాంప్రదాయం ఉంది. ఆ రోజున పౌరాణిక పాత్రలు ధరించి అభినయిస్తూ గృహస్తులు సమర్పించే కానుకలను కళాకారులు స్వీకరించి దీవిస్తారు. అనంతరం గౌరీ వ్రతాలు, బొమ్మల నోముపెడతారు.

నోరూరించే పిండి వంటలు...

సంక్రాంతి పండుగ అంటేనే నోరూరించే పిండి వంటకాలకు ప్రత్యేకం. ముఖ్యంగా ఈ పండుగకు సకినాలు, గారెలు, నువ్వుల లడ్డులు, చేసుకోవడం ఆనవాయితీ. పండుగకు వారం రోజుల నుంచి పిండి వంటల తయారీలో మహిళలు నిమగ్నమయ్యారు. సకినాల తయారీ ఒక కళ. ఇవి చేయడం అందరికీ రావు. సంక్రాంతికి వారం రోజుల నుంచి మహిళలు ఒకరి ఇంటికి ఒకరు వెళ్లి సకినాలు చేయడానికి సహాయపడుతారు. అలాగే గారెలు, నోరూరించే బెల్లపు అరిసేలు, మురుకులు, గరిజెలు, చేయడంతో పాటు మూడు రోజులపాటు రంగురంగుల రంగవల్లులు వేస్తారు. ఏ పల్లె చూసిన సంక్రాంతి సంబురాలతో, బంధువుల రాకతో ప్రతి ఇళ్లు కళకళలాడుతుంటుంది.



సకినాలు చేస్తున్న మహిళలు

పతంగుల వేడుక...

సంక్రాంతి రోజు పెద్దలు పిండి వంటల తయారీలో నిమగ్నమైతే పిల్లలు పతంగులను ఎగురవేస్తూ ఆనందోత్సాహల నడుమ గడుపుతారు.

పద పదవే గాలిపటమా..!

- జాగ్రత్తలు పాటిస్తేనే ఆనందం
- పిల్లలకు తల్లిదండ్రులు తోడుండాలి



విద్యుత్తు అధికారులు రూపొందించిన వాల్‌పోస్టర్

ఇచ్చోడ, జనవరి12, (ఆంధ్రజ్యోతి): సంక్రాంతిపండుగలో మహిళలు రంగవల్లులు.. పెద్దలకు ఆటలపోటీలు ఒక ఎత్తయితే.. చిన్నారులకు గాలిపటాలతో దోస్తీ ఎక్కువగా ఉంటుంది. ఆకట్టుకునే వర్ణాల్లో.. అచ్చెరువొందించే ఆకారాల్లో పిల్లల్లో ఉత్సాహాన్ని నింపే పండుగ ఇది. వారికి వినోదాన్ని పంచడమే కాదు.. పోటీతత్వాన్ని పెంచే ఉత్సవమిది. ఇందులో ఆనందం ఎంత ఉంటుందో విషాదం దాగి ఉంటుంది. ప్రతి ఏటా ఏదో ఒకచోట అనుకొని ప్రమాదాలు వెంటాడుతూనే ఉంటాయి. చిన్నారుల వెంట తల్లిదండ్రులుండి పతంగులు ఎగురవేయించాలి.

● చైనా మంజా వినియోగించొద్దు

పతంగులకు మంజా కట్టి ఎగురవేయడంతో అవి విద్యుత్తు తీగలకు చుట్టుకుని సరఫరాలో అంతరాయం కలుగడమే కాకుండా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా యి. చెట్లకు, విద్యుతు తీగలకు చుట్టుకున్న మాంజల కారణంగా పక్షులు మృతిచెందు తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో 2007లోనే అటవీశాఖ అధికారులు చైనా మంజా వినియోగంపై నిషేదం విధించి నప్పటికీ ఇంకా పలువురు వాటినే వినియోగిస్తున్నారు. పోలీసులు సంబంధిత దుకాణాలపై దాడులు చేసి కేసులు నమోదు చేసున్నా గుట్టుచప్పుడు కాకుండా కొందరూ చైనా మంజా విక్రయాలు జరుపుతునే ఉన్నారు. ఈ మంజా వినియోగంతో పక్షులు చనిపోతే 3-7 ఏళ్ల జైలు శిక్ష, లేదంటే రూ.10వేల జరిమానా విధించే అవకాశం ఉంది. ఈసారైనా కనీస జాగ్రత్తలు పాటిస్తూ.. సాధారణ దారంతోనే పతంగులు ఎగురవేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

పాటించాల్సిన జాగ్రత్తలు

- రహదారుల పక్కన గాలిపటాలు ఎగురవేయకూడదు. బహిరంగ ప్రదేశాలు, మైదానాలను ఎంపిక చేసుకోవడం మంచిది.
- రక్షణ గోడలున్న భవనాలపైనే ఎగురవేయాలి.
- ప్రమాదకరమైన చైనా, మెటాలిక్ మంజాలు వినియోగించొద్దు.
- చెట్లకు, విద్యుత్తు తీగలకు చిక్కుకున్న గాలిపటాలను తీసుకోవడానికి ప్రయత్నించొద్దు.
- కాటన్, నైలాన్ లెనిన్‌తో తయారుచేసిన మంజా వినియోగించడం శ్రేయస్కరం.
- తెగిన గాలిపటాన్ని అందుకోవడానికి ప్రయత్నించోద్దు, పైకి చూస్తు పతంగి కోసం పరిగెత్తడం వల్ల ప్రమాదం బారినపడే అవకాశం ఉంటుంది.
- వాహనాలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో గాలి పటాలతో ఆటలాడకూడదు.
- గాజుపూత పూసిన మాంజ ధారాన్ని గాలిపటాలకు కట్టొద్దు. వీటితో చేతి వేళ్లు తెగిపోయే ప్రమాదం ఉందని మరిచిపోవద్దు.



మాంజతో ఇచ్చోడ సబ్‌స్టేషన్ పరిధిలో ఇటీవల మూడుసార్లు ట్రిప్ అవ్వగా మరమ్మతులు చేస్తున్న సిబ్బంది



జాగ్రత్తలు తీసుకోవాలి..

పతంగుల్ని మనం ఎక్కడినుంచి ఎగురవేస్తున్నాం. అక్కడున్న భౌగోళిక పరిస్థితి ఏమిటి? రాళ్లు.. ముళ్లు.. గాజుపెంకులు ఉన్నాయో చూసుకోవాలి. భవనం మీధి నుంచి ఎగురవేస్తే శ్లాబ్ విస్తీర్ణం వంటి వాటిని అవగాహన చేసుకోని వెళ్లాలి. దాబాపై ఇనుపరాడ్లు పొడవాటి ఇనుప వస్తువులు ఉండకుండా జాగ్రత్త తీసుకుంటే మంచింది. ముఖ్యంగా విద్యుత్తు తీగలకు దూరంగా నిలబడి గాలిపటాలను ఎగురవేయాలి. ప్రధా నంగా టవర్లకు దూరంగా ఉండాలి. పోష కులు వెంట ఉండి చిన్నారులతో పతంగులను ఎగురవేయించడం చాలా మంచింది.

● భీమేష్, సీఐ ఇచ్చోడ

కమనీయంగా ధనుర్మాస ఉత్సవ వేడుకలు



తిరుమంజన సేవలో పాల్గొన్న విశేష కైంకర్య దాతలు

భైంసా, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవ వేడుకలు చివరి అంకానికి చేరుకున్నాయి. గత నెల 16న ప్రారంభమైన ఉత్సవాలు సోమవారం జరిగే గోదా, రంగనాథుల కళ్యాణోత్సవముతో ముగియనున్నాయి. వేడుకలలో భాగంగా ఆదివారం గోదా, రంగనాథులు కళ్యాణ తిరుమంజన కార్యక్రమాలు కమనీయంగా కొనసాగాయి. ఉదయం వేళలో ప్రారంభమైన తిరుమంజనం కార్యక్రమాలు మధ్యాహ్నం వేళ వరకు సంప్రదాయబద్దంగా కొనసాగాయి.తిరుమల తిరుపతి దేవస్థాన అచార్య పురుషులైన శ్రీమాన్ వీరవల్లి శ్రీనివాస రాఘవాచార్యుల శిష్యులైన నిర్మల్‌కు చెందిన ఇందూర్తి అచార్య కళ్యాణ్ చేతుల మీదుగా తిరుమంజనం అచార వ్యవహారాలకు అనుగుణంగా నిర్వహింపబడింది ఇందులో భాగంగా గోదా, రంగనాథుల విగ్రహాలకు శోడచ కలశాలతో మంగళ స్నానాలను నిర్వహింపచేశారు. విగ్రహాలకు పసుపుతో అద్ది శోభయమానంగా అలంకరించారు. అనంతరం పంచామృతాలతో మంగళస్నానాలు అచరింప చేశారు. ఈ సందర్భంగా విశేష కైంకర్య దాతలకు ఆశీర్వనాలు అందచేసి స్వామివారి చిత్రపటం, శేష వస్త్రాలను బహుకరించి తీర్థ ప్రసాదాలను అందచేశారు. తిరుమంజనంలో పట్టణ భక్తులతో పాట సమీప గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడే గోదాదేవి కళ్యాణం

పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవోపేతంగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు భాగంగా సోమవారం గోదాదేవి కళ్యాణం జరగనుంది. ఇందుకు గాను ఆలయ నిర్వాహణ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టింది. కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గాను ఆలయాన్ని పూలతో అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దారు. కళ్యాణ వేడుక నిర్వాహణ కొరకు గాను ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేశారు. ఉత్సవ మూర్తులను కళ్యాణోత్సవ వేడుకలకు ముస్తాబు చేశారు. వేకువ జాము నుంచి గోదాదేవి కళ్యాణ వేడుకలు ప్రారంభం కానున్నట్లు ఆలయ నిర్వాహక కమిటీ వెల్లడించింది. వేడుకల ఘట్టం ముగిసిన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఆలయ కమిటీ వివరించింది.

వైభవంగా శ్రీ గోదా రంగనాథుల స్వామి కల్యాణం



శ్రీ గోదా రంగనాథుల స్వామి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

దస్తురాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అలయ అర్చకులు కొండ మాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ గోదారంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం, కానుకలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు



మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత నాయకుడు సుబ్రహ్మణ్యం

నిర్మల్ రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉత్సవ బాంకెట్ హాల్‌లో ఆదివారం సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత నాయ కుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... రైతులు తమ పంటలను చేతికి వచ్చిన సమయంలో జరుపుకునే గొప్ప పండుగ సంక్రాంతి అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు

నర్సాపూర్(జి), జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2000-01 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యా ర్థులు ఆదివారం ఒక్క చోట కలుసుకున్నారు. పాఠశాలలో సిల్వర్ జూబ్లీ పేరిట అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత మిత్రులందరూ హాజరయ్యా రు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యను నేర్పిన గురువులను సన్మా నించారు. అనంతరం అందరూ కలిసి భోజనాలు చేశారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు భోజారెడ్డి, చం ద్రగౌడ్, శ్రీధర్ రెడ్డి, రమేష్, ఎల్లారెడ్డి, భూమేష్, విఠల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మురళీధర్, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు పాల్గొన్నారు.



కలుసుకున్న పూర్వ విద్యార్థులు

దస్తురాబాద్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆదివారం 2000-2001 పదోతరగతి గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ప్రధా నోపాధ్యాయులు రవీందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్ ఎలా ఉండాలో అలా ఉన్నాయని అన్నారు. విద్యార్థులందరూ కలిసి గురువులకు శాలువాతో సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుని ఆట పాటలతో కేరింతలతో అలరించారు. కార్యక్రమంలో అల నాటి ఉపాధ్యాయ విజయ్‌కుమార్, రఘునాథ్, సదానందం, వెంకట రమణ, శంకర్, సురేష్ చందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మస్కాపూర్ విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఖానాపూర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కోదాడలో ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్‌వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో 49 కిలోల విభాగంలో పాఠశాలకు చెందిన ఏ.విష్ణు అనే విద్యార్థి వెండి పతకం, జూనియర్స్ 55 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించగా 67 కిలోల విభాగంలో ఎం. సాయి అనే విద్యార్థి వెండి పతకాన్ని సాధించినట్లు పాఠశాల పీడీషేక్ ఇమ్రాన్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు, సహా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన శిక్షకులను స్థానికులు అభినందిస్తున్నారు.

నాలుగు తరాలతో జన్మదిన వేడుకలు



రాథోడ్ జమునిబాయి

నేరడిగొండ జనవరి 12 : బహుమతులు కా దు బంధాలు ముఖ్యమని 120వ సంవత్సర జన్మ దిన వేడుకలో రాథోడ్ జమునిబాయి అన్నారు. కుంటాల (కే) గ్రామా నికి చెందిన రాథోడ్ జమనిబాయి 120వ జన్మదిన వేడుకలను నాల్గు తరాల కుటుంబ సభ్యుల సమక్షంలో కుంటాల జలపాతం వద్ద అదివారం ఘనంగా జరుపుకు న్నారు. కొడు కు, కోడళ్ళు, బిడ్డలు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాళ్ళు, మునిమనుమలు, మనుమరాళ్ళు వివిధ ప్రదేశాల్లో బాంబే, హైదరాబాద్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డవాళ్ళు దాదాపు 250 మంది వచ్చారు. ఆమె మనువడైన డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రామా రావ్ రప్పించగా అతనిని అందరూ అభినందించారు. 120 వయస్సులో సైతం తన పనులను తానే చేసుకుంటుంది.

ఘనంగా పూసాయి ఎల్లమ్మ జాతర



భక్తులతో కిటకిటలాడుతున్న పూసాయి ఎల్లమ్మ ఆలయం



దుకాణాల వద్ద సందడి



జాతరలో వెలిసిన దుకాణాలు

జైనథ్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పూసాయి గ్రామంలోని రేణుకామాత (ఎల్లమ్మ) జాతర పుష్య మాసం నుంచి మాగామాసం వరకు నెలరోజుల పాటు కొనసాగనుంది. ఆదివారం పూసాయి ఎల్లమ్మ ఆలయం భక్తులు మహిళలతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాలతోపాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కోనేరు స్నానం అడి నైవేద్యాలను వండారు. మేకలు, కోళ్లను ఎల్లమ్మ తల్లికి బలి ఇచ్చి ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉండాలని వేడుకుతున్నారు. పూసాయి జాతరలో వెలిసిన వివిధ దుకాణాలకు వస్తువులను భక్తులు, మహిళలు కొనుగోలు చేశారు. భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వి.పురుషోత్తం పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

రేషన్ పద్ధతిలో కింగ్ ఫిషర్ బీర్ల కేటాయింపు

- టీజీ బీసీఎల్ డిపోలో తగ్గిన నిల్వలు

భైంసా, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): టీజీ బీసీఎల్ ఆదిలాబాద్ డిపో నుంచి వైన్స్ షాపులు,బార్ అండ్ రెస్టారెంట్లకు రేషన్ పద్ధతిన కింగ్ ఫిషర్ బీరు కేసుల కేటాయింపు జరుగుతోంది. యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీ) సంస్థ బుధవారం నుంచి తమ కింగ్ ఫిషర్ బ్రాండ్ బీర్ల విక్రయాలను రాష్ట్రానికి నిలిపివేసింది. ఈ క్రమంలో టీజీ బీసీఎల్ డిపోలకు యూబీ సంస్థ ద్వారా నాలుగు రోజులుగా బీర్ల సరఫరా పూర్తి స్థాయిలో నిలిచిపోయింది. దీంతో ఆదిలాబాద్ డిపో పరిధిలోనున్న ఆదిలాబాద్, నిర్మల్, అసిఫాబాద్ జిల్లాల్లోని వైన్స్ షాపులు,బార్ అండ్ రెస్టారెంట్లకు బుధవారం నుంచి శుక్రవారం వరకు కింగ్ ఫిషర్ కంపెనీ చెందిన బీర్ల సరఫరా జరుగలేదు. శనివారం డిపోలో నున్న నిల్వలను రేషన్ పద్ధతిన మూడు జిల్లాల పరిధిలోని 140 వైన్స్‌లకు కేటాయించారు. డిపో పరిధిలో 14 వేల వరకు కింగ్ ఫిషర్ బీరు కేసుల నిల్వగా ఉండగా వాటిలో నుంచి 5,044 ప్రీమియమ్ బీరు కేసులు, 7,908 స్ట్రాంగ్ ప్రీమియమ్ బీరు కేసులను వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లకు సరఫరా చేశారు.ఇక నామమాత్రంగానున్న మిగతా నిల్వలు మరో రెండు రోజుల్లో కేటాయింపులు చేపడితే యూబీ బ్రాండ్ బీర్లనిల్వలు ఆదిలాబాద్ టీజీ బీసీఎల్ డిపో పరిధిలో పూర్తిగా ఖాళీ కానున్నాయి.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.8, కనిష్ఠం 16.2



ఆదిలాబాద్
జిల్లా వార్తలు
3
సోమవారం 13 జనవరి 2025



కలశానికి పూజలు చేస్తున్న మెస్రం వంశీయులు



పూజ చేయడానికి తరలివస్తున్న గ్రామంలోని మెస్రం వంశీయులు

వడ్‌గావ్‌లో కలశానికి ప్రత్యేక పూజలు

ఇంద్రవెల్లి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండువగా గుర్తింపు పొందిన ఏటా పుష్యమాసం అమావాస్యను పురస్కరించుకొని మెస్రం వంశీయుల నిర్వహించే కేస్లాపూర్ నాగోబా దేవత మహా పూజలకు అవసరమగు గంగాజలం కోసం బయలుదేరిన మెస్రం వంశీయులు శనివారం వడ్‌గాం గ్రామ పొలిమేరలో బస చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మెస్రం వంశీయులకు ఘన స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం గ్రామస్తులు ఝూరి(కలశం) దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. మెస్రం వంశీయులకు గ్రామస్థుల ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించారు. అనంతరం మెస్రం వంశీయులు వడ్‌గాం నుంచి ఉట్నూర్ మండలంలోని సాలేవాడ గ్రామానికి కాలినడకన వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు పటేల్, మెస్రం చిన్ను పటేల్, మెస్రం దేవ్‌రావు, మెస్రం లక్ష్మణ్ రావు, మెస్రం వంశీయులు కటోడ మెస్రం దేవ్‌రావు, కటోడ మెస్రం కోసేరావు, ప్రధాన్‌మెస్రం దాదారావు, మెస్రం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



● ఉట్నూర్‌లోని మండల పరిషత్ కార్యాలయం

ఏళ్లు గడుస్తున్నా.. ఎదురుచూపులే!

- జిల్లాలో అందని ద్రాక్షలా పలు సంక్షేమ పథకాలు
- మహిళలకు ఆర్థిక సహాయం కరువాయే..
- కొత్త జంటలకు ఇప్పటికీ అందని రేషన్ కార్డులు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న పేద, మధ్య తరగతి ప్రజలు



ఉట్నూర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం సాధించుకొని దశాబ్దం దాటింది. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించు కోకపోగా.. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో జాప్యం చేస్తోంది. దీంతో సంక్షేమ పథకాలపై ప్రజల ఆశలు సన్నగిల్లుతున్నాయి. సంక్షేమ పథకాలు అందని ద్రాక్షలా మారాయని ప్రజలు విమర్శిస్తున్నారు. దేశంలోనే అగ్రగామిగా పాలన కొనసాగిస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం.. చింత ఆకులో భోజనం వడ్డించి.. విందు ఇస్తున్నట్లుగా పథకాలు కొనసాగిస్తున్నామనడం పట్ల ప్రజలు గుసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నోడికి పథకాలు అన్నట్లుగా పథకాలు అందుతుండగా.. లేనివాడు లేనివాడి గానే మిగిలిపోతున్నాడని పరిశీలకులు అంటున్నారు. ఒకవైపు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామంటున్న ప్రభుత్వం.. మరోవైపు ఏమాత్రం తిండి పెట్టని సంక్షేమ పథకాలు ఎందుకు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన సర్వే నిర్వహించి దరఖాస్తులు వేల కుప్పలుగా తీసుకున్నా.. వాటి ప్రయోజనం అందడం లేదని ప్రజలు అంటున్నారు.

కొత్త రేషన్ కార్డుల జాడేది?



అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రకటించిన రేవంత్ రెడ్డి సర్కారు.. కొత్త రేషన్ కార్డులు జారీ చేయకుండా అప్పుడు ఇప్పుడు అంటూ కాలం గడిపేస్తోంది తెలంగాణ రాష్ట్రంలో కార్డులు లేని పేదలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో పేద ప్రజల రేషన్ కార్డులను రద్దు చేసిందని, అప్పటి కంప్యూటర్ ఆపరేటర్ల చర్యల వల్ల కొందరి కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు గల్లంతు కాగా.. సవరణకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో వేలాది కుటుంబాలు రేషన్ కార్డుల్లో పేర్లు లేక సరుకులు అందుకోవడం లేదు. గత పదేళ్ల కాలంలో ఎంతో మంది పెళ్లిలు చేసుకున్నారు. అయితే వేరు కాపురాలు పెట్టుకొని జీవిస్తుండగా.. వారికి కొత్త కార్డులు జారీ చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన నాటి నుంచి కొత్త కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వాలు చేపట్టలేదు. ఫలితంగా చాలా మంది కొత్త రేషన్ కార్డుల

(తరువాయి 4వ పేజీలో...)

దరఖాస్తు పెట్టుకుని ఐదు ఏళ్లు అవుతోంది

: జాఖ్మిడి రాములు, పాత ఉట్నూర్



వృద్ధాప్య పింఛన్ కోసం దరఖాస్తు పెట్టుకొని ఐదేళ్లు కావొస్తున్నా.. ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయలేదు. ఆరు పదుల వయసు దాటి ఇబ్బందులు పడుతున్న నాకు.. ప్రభుత్వం వెంటనే వృద్ధాప్య పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలి.

వితంతువు పింఛన్ మంజూరు కాలేదు

: జక్కుల మల్లవ్వ, నాగపూర్



వితంతు పింఛన్ కోసం ఐదేళ్ల క్రితం దరఖాస్తు పెట్టుకున్నా. అయినా ప్రభుత్వం కొత్త పింఛన్‌లు మంజూరు చేయడం లేదని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా.. ఫలితం లేకుండా పోతోంది. ప్రభుత్వం వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేయాలి.

రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి

: ఇప్ప మధుకర్, బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు



గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల కు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. గత ప్రభుత్వం పింఛన్‌లు, కొత్త రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో ఎందరో ప్రజలు విసిగి వేసారి బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పారు. ఆ తర్వాత ప్రజాపాలన ప్రభుత్వాన్ని గద్దె ఎక్కించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సామాన్య ప్రజల సమస్యలు పరిశీలించి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి.



తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

కనీస అవసరాల కల్పనే ధ్యేయంగా కృషి

నేరడిగొండ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): బోథ్ నియోజకవర్గంలో కనీస అవసరాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని పట్‌పడి తండాలో రూ.75లక్షల నిధులతో తారు రోడ్డు నిర్మాణంతో పాటు కోర్టికల్ గ్రామంలో భీమన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ఆడే వసంత్‌రావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, సురేందర్, ప్రతాప్‌సింగ్, విజయ్, శివారెడ్డి, ఆడే రాంచందర్, తదితరులున్నారు.



ఉట్నూర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక ప్రియాంక గాంధీ : ఎమ్మెల్యే

ఉట్నూర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి వయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నేతలకు తినిపించి, ప్రియాంకగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో అలుముకున్న చీకట్లను ప్రాలదోలడానికి, దేశ ప్రజలపై జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించే గొంతుకగా ప్రియాంక గాంధీ నిలుస్తున్నారని పేర్కొన్నారు. మరో ఇందిరాగాంధీలా తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఖయ్యుం, జై వంత రావ్, రాజేష్ నాయక్, చంద్రయ్య, పరమేశ్వర్, స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి'

ఇంద్రవెల్లి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న, హైదరాబాద్‌లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మండే మాదిగల గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కాంబ్లే బాలాజీ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా అందారే బాలాజీ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా నలిగంటి రవి మాదిగ, ఉపాధ్యక్షులుగా సూర్యవంశీ సంభా మాదిగ, కార్యదర్శిగా ఆరేళ్లీ సంతోష్ మాదిగ, సంయుక్త కార్యదర్శిగా ఉప్పరి డేవిడ్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా మెకానే కిషోర్ మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్‌గా తుంగపిండి నితేష్ మాదిగ తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల అస్తిత్వమైన డప్పుతోనే యుద్ధం చేయబోతున్నామని ఫిబ్రవరి 7న నింగి, నేల దద్దరిలేలా మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని అన్నారు.

యువతకు వివేకానంద ఆదర్శం

● నేషనల్ యూత్ డే వేడుకల్లో ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయాధికారి శివరాం ప్రసాద్ ● జిల్లావ్యాప్తంగా ఘనంగా స్వామి వివేకానంద జయంతి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంతో యువత తమ లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ఆ దిశగా ముందుకు సాగాలని, స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయాధికారి శివరాం ప్రసాద్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే వేడుకలను నిర్వహించారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో పాటు ఆయా రంగాల్లో రాణిస్తున్న యువకులకు ప్రశంస పత్రాలు, మెమోంటోలు అందించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. కానీ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకుంటుందన్నారు. అంతేకాకుండా చిన్న వయస్సులోనే దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్‌ల బారీన పడుతున్నారన్నారు. యువత తమ దృష్టిని చదువుతో పాటు ఆరోగ్యాన్ని ఆటలవైపు మళ్లించాలని సూచించారు. జీవిత చరిత్రలను చదువుతూ మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తాము ఎంచుకున్న క్రీడా రంగాల్లో రాణించేలా నిత్యం సాధన చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

● మహనీయుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలి : రిమ్స్ డైరెక్టర్

యువత మహనీయుల చరిత్రన స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడవాలని ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ సూచించారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని రిమ్స్ మెడికల్ ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, వైద్యులు, వైద్య, విద్యార్థులు ఉన్నారు.

● మహోన్నతమైన వ్యక్తి వివేకానంద : ఎమ్మెల్యే పాయల

ఆదిలాబాద్ రూరల్: చిన్న వయసులోనే దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానందుడిని, యువతకు ఆయనే ఆదర్శమని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఆదివారం యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడు యువతకు స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని, వారు చూపిన బాటలో నడవాలని కోరారు. మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ చిన్న వయసులోనే అపార జ్ఞానాన్ని సంపాదించి ప్రపంచ దేశాలకు భారత దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన వ్యక్తి వివేకానందుడు అని తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు బాలశంకర్ కృష్ణ, ఊరే గణేష్, పసుపుల రాజు, గణేష్ వర్మ, కేమ శ్రీకాంత్, ప్రశాంత్, సవీన్ రెడ్డి, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులను ప్రదానం చేస్తున్న న్యాయాధికారి శివరాం ప్రసాద్

● దేశ ఖ్యాతిని చాటిన మహనీయుడు : ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్: దేశ ఖ్యాతిని ప్రపంచంలోని నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని వివేకానంద చౌక్ వద్ద నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ అపర మేధావి, భరతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకనంద అని అన్నారు. జ్ఞానంతో లోకాన్ని జయించవచ్చని వివేకానంద చెప్పేవారని తెలిపారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడుస్తూ వారి ఆలోచనలను సిద్ధాంతాలను మదిలో ఇముడ్చుకుని , ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు కొండేరి రమేష్, రాథోడ్ రితీష్, గడ్డం ప్రకాష్, శ్రీరాం నాయక్, బానోతు జగన్, బింగి వెంకటేష్, సాడిగే రాజ్ గోపాల్, షికారి శ్రీనివాస్, గొర్రెల నాగన్న, శ్యాం సుందర్, కాలేరి రవి, ఉస్కె మల్ల దేవదాస్, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వామి వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని దంతాన్‌పల్లిలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సులేమాన్‌తో కలిసి పూలమాలలు వేసి బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ నివాళులర్పించారు. ఇందులో మొహమ్మద్ ముజీబ్, క్రాంతి పవార్, షంషొద్దీన్, దినేష్, నదీం, నజీర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్



ఉట్నూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల శంకర్, మాజీ మంత్రి జోగు రామన్న

యువజన దినోత్సవాల్లో గందరగోళం!

● యువజన సంఘాల జిల్లా అధ్యక్షున్ని తొలగించాలని పలువురు సభ్యుల డిమాండ్



వాగ్వాదానికి దిగిన ఇరు వర్గాలు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన యువజన దినోత్సవాల్లో గందరగోళం నెలకొంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువజనోత్సవ వేడుకలు గందరగోళానికి దారి తీశాయి. జిల్లా యువజన సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను జరపగా.. కార్యక్రమ అతిథులు వివేకానంద విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అయితే వేడుక అనంతరం కొందరు యువజన సంఘాల సభ్యులు యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు అయిన బాలశంకర్ కృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 25 ఏళ్లుగా ఒక్కడే ఏకచత్రాధిపత్యం చేస్తున్నారని వారు ఈ సందర్భగా ఆరోపించారు. ఆయనని తొలగించి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని పలువురు సభ్యులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దీంతో కొద్దిసేపు ఇరు వర్గాల వారు వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు రంగంలోకి దిగి ఇరువురిని శాంతింపజేశారు.

అనంతరం యువజన సంఘాల సభ్యులు మాట్లాడుతూ ఏళ్లగా ఒకే జిల్లా కార్యవర్గం పని చేస్తోందని, యువతకు ప్రోత్సాహం దక్కడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నప్పటికీ తమకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదంటూ ఆరోపించారు. తమకు కనీస సమాచారం లేకుండానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కొత్త కార్యవర్గం ఎన్నికకు తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాగా, ఎటువంటి సమస్య ఉన్నా.. తనను సంప్రదించాలని అక్కడే ఉన్న ఎమ్మెల్యే పాయల శంకర్ సూచించడంతో ఆయనకే తమ ఇబ్బందులను వివరిస్తామని సభ్యులు నిర్ణయించారు. మొత్తానికి సమాజ శ్రేయస్సు కోసం పాటు పడే యువజన సంఘాల ప్రతినిధుల మధ్య వివాదాలు రోడ్డుకెక్కడం స్థానికంగా చర్చనీయాంశమైంది.